# కేంద్ర మంత్రి పియూష్‌గొయల్‌ను కలిసిన గుండుపల్లి సతీష్

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



విశాఖ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, టెక్స్‌టైల్ శాఖ మంత్రి, మాజీ రైల్వే మంత్రి పియూష్ గొయల్‌ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు గుండుపల్లి సతీష్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం సింహాచలం అప్పన్న చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైల్వే మంత్రిగా వ్యవహరించినప్పుడు జెడ్ఆర్‌యూసీసీ సభ్యులుగా ఉన్నప్పుడు గల విషయాలను గుర్తు చేసినట్లు తెలిపారు. సమాజం పట్ల సతీష్‌కున్న శ్రద్ధను, ఆయన చేసిన సేవలకు గాను మంత్రి అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ కొరకు అవగాహన ర్యాలీ

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త




జీవీఎంసీ 87వ వార్డు కణితికాలనీ కళింగ వీధి డాలీప్లే స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ కొరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పర్యావరణ కాలుష్యం అవగాహన కల్పించారు. వార్డు కార్పొరేటర్ బొండా జగన్, వార్డు వైసీపీ నాయకులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ కోసం అవగాహన కల్పించాలని పిల్లలు తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొద్ద గోవింద్, ప్రగడ వేణుబాబు, గ్రామ కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, దుగ్గపు దానప్పలు, పాలిశెట్టి సత్యనారాయణ, సూరిబాబు, సన్యాసి, దాక సత్తిబాబు, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తానం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడోత్సవాలు

పరవాడ, అక్టోబర్28, ప్రభాతవార్త



పరవాడ మండలం తానం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడోత్సవాలును పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూవిద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడా ప్రతిభను వెలికి తీసి మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో తానం స్పంచ్ కన్నూరు దేవి, పీఎంసీ చైర్మన్ రొంగలి పరమేశ్వరి, వైసీపీ సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు, తానం పాఠశాల హెచ్ ఎం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భెల్ జీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



భెల్ ఎంప్లాయిస్ రైట్స్ ప్రొటక్షన్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు ఆధ్వర్యంలో భెల్ జీఎం(హెచ్‌పీవీపీ యూనిట్) ఎస్.జితేంద్రరెడ్డి పుట్టినరోజు సందర్భంగా యూనియన్ తరుపున మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చెం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మిక యసమస్యల పై చర్చించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మద్ది ముసిలి రెడ్డి, కరణం దేముడు, ఎంఎన్ మూర్తి పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ డ్రైడే ఫ్రైడే చేపట్టాలి:జీఎన్ఆర్

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త




సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతకర వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తూ పలు నివారణ కార్యక్రమాలును చేపటడుతున్నాయని అందులో ఒకటైన డ్రైడే ఫ్రైడే పై ప్రతీ ఒక్కరూ అవగాహన ఏర్పర్చుకొని ప్రతీ శుక్రవారం ఇంట్లో అత్యవసరానికి కావల్సినంత నీటిని ఉంచుకొని మిగతా నీటి పాత్రలను ఖాళీ చేసి మరుసటి రోజు ఆయా పాత్రలను నీటితో నింపుకున్న నాడు సీజనల్ వ్యాధుల కారక దోమల నుండి రక్షణ పొందవచ్చని జీవీఎంసీ జోన్-5 కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వార్డులో పలు విభాగాల అధికారులతో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్, ఎస్ఎస్ జనార్దన్, ఏఈ కనకరాజు, జోన్ మలేరియా ఇన్‌స్పెక్టర్ నల్ల శ్రీనివాస్ యాదవ్, సూపర్ వైజర్ దుల్లా శ్రీనివాసరావు, మలేరియా సిబ్బంది లలితకుమారి, శ్రీదేవిలతో పాటు పలు విభాగాల జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలెంటీర్లు, స్థానిక వైకాపా నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక భవనం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ లావణ్య

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డు ములగాడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న సామాజిక భవనం పనులను వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య, అధికారులతో కలిసి పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు గులవిందల కృష్ణ, ఎఈ సత్యనారాయణ, వర్కు ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపై వైసీపీ నేతలది సవతి ప్రేమ

## భూములను దోచేయడానికి కంకణం కట్టుకున్నారు

## -ఉత్తరాంధ్ర వైసీపీ నేతల తీరుపై కార్పొరేటర్ బొండా జగన్ మండిపాటు

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రుషికొండ భూముల పై నిరసన తెలిపేందుకు శుక్రవారం వెళ్తున్న 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్‌ను దువ్వాడ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బొండా జగన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పై ఎనలేని ప్రేమను ఒలకబోస్తున్న వైసీపీ నేతలు ఇదే ప్రాంతంలో భారీ పరిశ్రమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ భవిష్యత్ అంధకారంలో ఉంటే ఎందుకు మాట్లాడడం లేదని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ప్రశ్నించారు. విశాఖలో భూములను దోచేయడానికి మూడు రాజధానుల అంశాన్ని పైకి తెచ్చారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంటు కోసం నాడు భూములిచ్చిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదని, ప్లాంటును ప్రైవేటుపరం చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించి ఏడాది దాటినా దానిపై పన్నెత్తి మాట్లాడని వైసీపీ ఉత్తరాంధ్ర నేతలకు విశాఖపై ఒక్కసారిగా ప్రేమ పుట్టుకురావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజా ఉద్యమాన్ని అనగదొక్కడమే పనిగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రుషికొండ మంచుకొండలా కరిగిపోతుంటే దానిని అభివృద్ధి అంటారా అని ప్రశ్నించారు. అమరావతి రైతుల పాదయాత్ర పైనా లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

# ఎమ్మెల్యే నాగిరెడ్డిని కలిసిన స్టీల్‌ప్లాంట్ అడ్మినిస్ట్రేషన్ సీజీఎం లకర

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



బీసీ రోడ్డు క్యాంప్ ఆఫీస్ వద్ద విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మినిస్ట్రేషన్ సీజీఎం(హెచ్ఓడీ) లకర గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విశాక విమల విద్యాలయం పరిసర ప్రాంతాల పై స్కూల్ మెయిన్ రోడ్డు పై కొత్త కల్వర్టు నిర్మించాలని, స్కూల్ పిల్లలకి ఇబ్బంది కలగకుండా స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, రోడ్డు ఇరుపక్కల పైపుల వల్ల ట్రాఫిక్ ఇబ్బంది పడుతుంది ఇవన్నీ శుభ్రపరచాలని ఎమ్మెల్యేని కోరారు. కార్యక్రమంలో డీజీఎం రామేంద్రప్రసాద్, మేనేజర్ సింహాద్రి, మార్డుపూడి పరదేశి, గొందేశి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 624వ రోజు దీక్షలో ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న దీక్షల్లో 624వ వార్డు అయిన శుక్రవారం ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. పరిపక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వ రంగంలో కొనసాగుతుందని ప్రకటించే వరుకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు శ్రీనివాస్‌రెడ్డి, బ్రాహ్మయ్య, గోవింద్, రాము, ఈశ్వరరావు, ఎన్ఎస్ రెడ్డి, దామోదర్, తారక్‌రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పునరుద్దరణకు వినతి

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



నాతయ్యపాలెం బంగారమ్మ గుడి, సాయిబాబా గుడి, ఎలిమెంటరీ స్కూల్ వైపు నుండి ఎన్‌హెచ్-5 విశాఖ డైరీ ఆసుపత్రి, కిమ్స్ ఆసుపత్రి రోడ్డు వైపు రాకపోకలు సాగించుటకు సర్వే నెం 112, 113, 135, 136, 137ల గుండా పూర్వము రోడ్డు ఉండేదని ప్రస్తుతం రోడ్డు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు రహదారిని పునరుద్దించుటకు ప్రజల తరుపున రీజనల్ డైరక్టర్‌కు వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. సదరు భూమి గుండా 40అడుగుల రోడ్డుకు గానూ ఈఎస్ఐ నుండి తమరు పరిశీలించాలని రహదారికి కావల్సిన భూమిని ఏర్పాటు చేసి సదరు రోడ్డు పనులను చేపట్టులకు ఆదేశించాలని వినతిలో కోరారు.

# రాజమండ్రిలో జరుగు కార్తీక వనసమారాధనను జయప్రదం చేద్దాంరండి

గాజువాక, అక్టోబర్28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన కులాల(బీసీ) జేఏసీ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, బీసీ సంఘీయుల ముద్దుబిడ్డ మార్గాని నాగేశ్వరరావు నేతృత్వంలో గౌడ శెట్టిబలిజ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9గంట లకు రాజమహేంద్రవరంలో గల దివాన్ చెరువు వద్ద ఉన్న పుష్కరవనం అతిథి గృహంలోని కార్తీక వనసమారాధనను నిర్వహించడం జరిగింది. కావున బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతీ ఒక్కరూ తమ తమ కుటుంభాలతో కలిసి ఈ కార్తీక వన సమారాధనలో పాల్గొని మన ఐక్యమత్యాన్ని దశ దశల వ్యాపింపజేయవల్సిందిగా ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత కులాల యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ బీసీ సంఘం యువ నాయకులు, వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏకుల వెంకటేశ్ గౌడ్ అన్నారు. అనంతరం కరపత్రా లను విడుదల చేశారు. కార్యక్రమంలో గొర్లె సూరిబాబు, జెర్రిపోతుల గోవిందరావు, చుక్క ఈశ్వరరావు, చుక్క గణేష్‌గౌడ్, వడిసల శ్రీనివాస్, కొలుసు శ్రీనివాస్, కొలుసు గున్నరాజు, సంపంగి బుజ్జి, చెప జగదీష్ తదితర సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈకెవైసి జాబితా ప్రచురణ

ఎస్.రాయవరం,అక్టోబర్28,ప్రభాతవార్త



మండలంలోని చినగుమ్ములూరు సచివాలయం వద్ద ఈకెవైసీ జాబితాను నోటీసు బోర్డులో ప్రచురణ చేశారు. సర్పంచ్ గాడి అప్పల నర్సమ్మ చేతులమీదుగా సచివాలయ సిబ్బంది నోటీసు బోర్డులో ప్రచురించారు. గ్రామస్థులు పరిశీలించి, ఏమైనా అభ్యంత రాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

# ఎమ్మెల్యే బాబూరావు పరామర్శ

నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు పరామర్శించారు. మండలంలోని డిఎల్‌పురం హైస్కూల్లో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు తన వాహనంపై స్కూలుకు వస్తుండగా, రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తనతోపాటు మరో ఇరువురు చిన్నారులు కూడా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొల్లబాబూరావు అదే రహదారిలో గడపగడపకు వెలుతుండగా, వారిని పరామర్శించి మెరుగైన వైద్యంకోసం పంపించారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో లొడగల చంద్రరావు ఉన్నారు.

# అందరూ చల్లగా ఉండాలి -ఏ సమస్య ఉండకూడదు

## ఇదే జగనన్న గడప గడప లక్ష్యం

నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరూ చల్లగా ఉండాలి, మన ప్రభుత్వంలో ఏ సమస్యతో కూడా ఏ ఒక్కరూ కూడా సతమతమవకూడదని, ఏ సమస్య ఉన్నా సకాలంలో పరిష్కరించేటట్లు చూడాలని అందు కోసమే ఈ గడప గడప కార్యక్రమం అని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు శుక్రవారం గునిపూడి గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బాబూరావుకు సర్పంచ్ అయినంపూడి చినపేర్రాజు, మణిరాజు, సురేష్‌రాజులు స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి అందజేస్తున్న పథకాలు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయనేది అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు మహిళలు ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణాలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు శీరంనరి స్ంహామూర్తి, సూరకాసుల గోవిందు, గోసల రమణ, మండల కో-ఆప్షన సభ్యులు లొడగల చంద్రరావు, గొర్ల బాబూరావులతో పాటు అయినంపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

# టీడీపీ నాయకులను నిర్భందించిన పోలీసులు

నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త



విశాఖలో శుక్రవారం రుషికొండను సందర్శించేందుకు వెలతారనే నేపధ్యంలో టీడీపీ నాయకులను ఆ కార్యక్రమానికి వెళ్లకుండా ఇళ్ల వద్ద పోలీసులు మోహారించారు. విశాఖ లోని రుషికొండ, అక్రమ కట్టడాలను నిరసిస్తూ, టీడీపీ పోరుబాట పేరిట నిరసన చేపట్టిన విషయం తెలిసినదే. ఈమేరకు మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు అక్కడున్న టీడీపీ నాయకులు, గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణలతో పాటు పలువురు టీడీపీ నాయకులను వెళ్లకుండా అడ్డుకున్నారు. ఎస్.ఐ శిరీషా ముందస్తుగా టీడీపీ నాయకులకు తెలిపారు. ఈ అక్రమ అరెస్టులు దారుణమని, ప్రశ్నించే హక్కు లేదా అంటూ పొలిట్ బ్యూరో సభ్యురాలు అనితను కూడా అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని కొప్పిశెట్టి వెంకటేష్ ఖండించారు.

# షాపు దగ్ధం - రూ. 10 లక్షల ఆస్థినష్టం

నక్కపల్లి,అక్టోబర్28,ప్రభాతవార్త

అనుమానస్పదంగా ఓ కిరాణా షాపు దగ్ధమైన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది. మండలంలోని ఉపమాక శివారు మనభవానిపాలెంకు చెందిన గొర్ల శేషు జాతీయ రహదారి ప్రక్కన కిరణాషాపు నదుపుతున్నాడు. శేషు మేనల్లుడు మనభాల శ్రీను సహాయకుడుగా ఉంటున్నాడు. ఈనెల 27వ తేదీన తునిప్రాంతానికి చెందిన అల్లుచిన్న ఫోనులో శేషువులు మేనల్లుడు మనబాల శ్రీనుతో ఘర్షన పద్దారని, గురువారం ఉదయం షాపుదగ్గరకు వచ్చి ఘర్షణ పద్దారని, ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంత సంఘటన జరిగి రాత్రి అయ్యే సరికి షాపు అగ్ని ప్రమాదానికి గురవడం, ఆ సమయంలో షాపు కట్టి ఇంటి దగ్గర ఉన్న నాకు ఈ సమాచారం హైవే పోలీసుల ద్వారా తెలియడం, వెళ్లి చూసే సరికి పూర్తిగా దగ్ధమయ్యిందని, సుమారు 10 లక్షల వరకు ఆస్థినష్టం సంభవించి ఉంటుందని ఆ ఫిర్యాదులో శేషువులు తెలిపారు. తక్షణమే జరిగిన సంఘటనపై విచారణ చేయాలని ఎస్.ఐ శిరీషాకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ జి.శిరీషా శుక్రవారం తెలిపారు.



గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగామండలంలోని గునిపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి పలు సమస్యలు తెలియజేసిన మహిళలు వారితో పాటు వికలాంగులుకలసి వారి సమస్యలను తెలియజేసిన దృశ్యం. ఆయనతో పాటు వైకాపా నాయకులు అయినంపూడి చినపేరరాజు, అయినంపూడి మణిరాజు, సురేష్‌రాజు, శీరం నర్సింహామూర్తి, సూరకాసుల గోవిందు, గోసల రమణలు ఉన్నారు. ( నక్కపల్లి - ప్రభాతవార్త)

# వీఎంఆర్‌డీఏలో తాండవిస్తున్న అవినీతి

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

నిల్వ ఉన్న నీటిలో పాచి అనే చందంగా నేటి జీవితంలో అవినీతి సాధారణమనే పరిస్థితి వచ్చింది. విశాఖ ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ముఖ్యంగా వీఎంఆర్‌డీఏ శాఖలో జరుగుతున్న తంతుకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉద్యోగుల పనితీరు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లుగా తయారైంది.తద్వారా వీఎంఆర్‌డీఏ లో ఉన్న ప్లానింగ్, ఇంజనీరింగ్, అర్బన్ ప్లానింగ్, ఫారెస్ట్ డెవలప్మెంట్, అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖల్లో అవినీతి విపరీతంగా రాజ్యమేలుతుంది.

**వర్దనపు శోభన్ బాబు అక్రమాస్తుల విలువ రూ.10 కోట్ల పైనే..**

విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి.ఎం.ఆర్.డి.ఏ) ప్లానింగ్ అధికారి వర్దనపు శోభన్ బాబు ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ తాజాగా పంజా విసిరింది. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయనే ఆరోపణలతో ఈ నెల 26వ తేదీన తెల్లవారుజామున ఏకకాలంలో పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. లాసన్స్‌బే కాలనీలో ఆదిత్య రాయల్ ఎన్‌క్లేవ్‌లోని ఫ్లాట్, గాజువాక, భీమవరం ప్రాంతాల్లో ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లలో నిర్వహించిన తనిఖీలలో రూ.2.31లక్షల నగదు, 230 గ్రాముల బంగారం, 500గ్రాముల. వెండితో పాటు 3 ఫ్లాట్లు, ఖాళీ స్థలం, 90 సెంట్ల మామిడి తోట, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఖరీదైన గృహోపకరణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. శోభన్‌బాబుకు విశాలాక్షినగర్ విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంకుతో పాటు మరికొన్ని బ్యాంకుల్లో లాకర్లున్నాయని అధికారులు గుర్తించినట్లు తెలిసింది. తాడేపల్లిగూడెంలో ఖరీదైన సొంతిల్లు నిర్మించిన ఆయన కుటుంబ సభ్యుల పేరుతో నివాస, వాణిజ్య స్థలాలు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. వీటన్నింటి విలువ రూ.2.6కోట్లు కాగా అందులో రూ.2.07 కోట్ల వరకూ ఆదాయానికి మించిన ఆస్తులుగా తేల్చారు. వాటి మార్కెట్ విలువ కనీసం రూ.10 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. శోభన్ బాబుపై కేసు నమోదుచేసి అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**తన వాటా తనకు ఇవ్వాల్సిందే..**

విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి.ఎం.ఆర్.డి.ఏ)లో ప్లానింగ్ అధికారి వర్దనపు శోభన్ బాబు ఏ పని చేసి పెట్టాలన్నా తన వాటా తనకు ఇస్తేనే ఫైయిల్ మీద సంతకం పెట్టేవాడిని బహిరంగంగా చర్చించుకునే వాళ్లు. ఈ నేపథ్యంలో అతనిపై వచ్చిన అనేక ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ రంగంలోకి దిగి శోభన్ బాబు అక్రమాస్తులను బయటపెట్టింది .

**చిరుద్యోగిగా ప్రస్థానం.. తర్వాత చూస్తే.. !**

పట్టణ ప్లానింగ్ విభాగంలో ఒకప్పుడు శోభన్ బాబు చిరుద్యోగిగా ప్రస్థానం మొదలు పెట్టాడు. రానురాను ప్రమోషన్ మీద ప్రమోషన్ పొంది వీఎంఆర్‌డీఏలో అధికారి హోదా సంపాదించాడు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెనుమంచిలికి చెందిన శోభన్‌బాబు 1987లో టౌన్ ప్లానింగ్ విభాగంలో బిల్డింగ్ ఆఫీసర్(టీపీబీవో)గా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో చేరారు. 1997లో సూపర్‌వైజర్‌గా, 2009లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా, 2015లో అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. 2019నుంచి వీఎంఆర్‌డీఏలో ప్లానింగ్ అధికారి హోదాలో పనిచేస్తున్నారు. రియల్టర్లు, బిల్డర్ల నుంచి రూ.లక్షలు డిమాండ్ చేస్తూ ఎక్కడికక్కడ ఆస్తులు కూడబెట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, రాజమహేంద్రవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు ప్రాంతాల్లో ఇళ్లు, నివాస, వాణిజ్య స్థలాలు సంపాదించారు.విశాఖలోని గాజువాక సహా ఎక్కువ ప్రాంతాల్లో ఖరీదైన అపార్ట్‌మెంట్లలోనే ఫ్లాట్లు ఉండటంతో ఆయన ఏ స్థాయిలో బిల్డర్లను అక్రమాలకు ప్రోత్సహించి వాటిని వసూలు చేశారోనని ఏసీబీ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం శివారులో భోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో శోభన్‌బాబు ఇటీవలే ఒక ఫాంహౌస్ కొనుగోలు చేశారు. డెంకాడ సమీపంలో కొనుగోలు చేసిన మామిడితోట యజమానికి ఆర్‌టీజీఎస్ ద్వారా పంపిన డబ్బులు, కోట్లలో బేరమాడి ఆర్నెల్లలో రిజిస్ట్రేషన్ కోసం చేయించుకున్న అగ్రిమెంట్ సోదాల్లో లభించాయి. విశాఖ జిల్లా మధురవాడలో రూ.కోటికు అగ్రిమెంట్ చేసుకున్న ఆస్తిని కేవలం రూ.9 లక్షలకే కొనుగోలు చేసినట్లు శోభన్‌బాబు రికార్డుల్లో చూపడంతో మధ్యవర్తులు, బినామీల పాత్రపైనా అధికారులు దర్యాప్తులో తేల్చనున్నారు.

**బరితెగిస్తున్న అధికారులు..**

విశాఖలో అవినీతి చాపకింద నీరులా పాకిపోతోంది. చిన్న చిన్న పనులకు సైతం కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా లంచాలు డిమాండ్ చేస్తున్నారు. ఇందు కోసం ఏకంగా ప్రభుత్వ కార్యాలయాలనే అడ్డాగా చేసు కుంటున్నారు. ముఖ్యంగా వివిమ్మార్డీఏలో అవినీతి విపరీతంగా ఉందని తాజా ఏసీబీ దాడుల బట్టి చెప్పొచ్చు. ప్రస్తుతానికి వివిమ్మార్డీఏకు కమిషనర్ లేకపోవడంతో ఇన్‌చార్జ్‌గా కలెక్టర్ మల్లికార్జున్ వ్యవహరిస్తున్నారు. సెక్రెటరీ కూడా ఎవరూ లేకపోవడంతో జాయింట్ కమిషనర్ సురేంద్ర వివిఎంఆర్డీఏను నడిపిస్తునట్టు తెలుస్తుంది. కలెక్టర్ పర్యవేక్షణ కూడా లేకపోవడంతో ఇక్కడి ఉద్యోగుల తీరు మరీ దారుణంగా మారిందనే ఆరోపణలైతే ఎక్కువే ఉన్నాయి. మాములుగానే కలెక్టర్ ఆకస్మిక తనిఖీకి వస్తే అధికారులు, సిబ్బంది గడగడలాడిపోయేవారు. కానీ వివిమ్మార్డీయేకు ఇన్‌చార్జ్ కలెక్టర్ ఉన్నప్పటికీ ఎవరూ భయపడే పరిస్థితి కనపడడం లేదు. కలెక్టర్ కూడా వివిమ్మార్డీయే తనిఖీ ముచ్చటే మర్చిపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. తద్వారా ఎవరికివాళ్లు బాస్‌గా వ్యవహరిస్తూ లంచాల జాడ్యాన్ని కొనసాగిస్తున్నారు. అధికారి తీరు అలా ఉంటే కిందిస్థాయి సిబ్బంది కూడా విచ్చలవిడిగా వసూళ్లకు అలవాటుపడ్డారు. ఇదిలా ఉండగా తాజాగా ఏసీబీ వివిమ్మార్డీయే ప్లానింగ్ అధికారి శోభన్ బాబు అక్రమాస్తుల చిట్టా బయట పెట్టిన నేపథ్యంలో మిగిలిన అవినీతి అధికారులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఎప్పుడు ఎవరిపై విరుచుకుపడతారో తెలియక హడలిపోతున్నారు.

**మా రూటే సపరేటు...**

వివిమ్మార్డీయేలో ఏం జరుగుతోందనే విషయాన్ని పట్టించుకునే ఉన్నతాధికారి లేకపోవడంతో అధికారులు, సిబ్బంది బరితెగిస్తున్నారు. లంచం లేనిదే ఫైలు కదలడంలేదు. ప్రజలు కూడా తమ పని త్వరగా అవుతుందనే ఆశతో అడిగినకాడికి సమర్పించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా ఏసీబీ దాడులు సంచలనంసృష్టించినప్పటికీ కొందరు అధికారులు, సిబ్బంది ప్రవర్తనలో మాత్రం జంకుబెంకు కనపడంలేదు . యధావిధిగా కొందరు అధికారులు నేరుగా లంచం తీసుకుంటుండగా మరికొందరు కిందిస్థాయి సిబ్బంది ద్వారా, మరికొందరు బయటి వ్యక్తుల ద్వారా డబ్బులు అందుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ రూటు సపరేటని తమను ఎవరేం చేయలేరని బాహాటంగానే చెబుతున్నట్టు తెలుస్తుంది. ఏదిఏమైనా వివిమ్మార్డీయేలో పని చేస్తున్న అవినీతి జలగలను పూర్తి స్థాయిలో ఏరిపారేయాలని ఏసీబీ అధికారులను ప్రజలు కోరుకొంటున్నారు.

# విశాఖలో టెన్షన్.. టెన్షన్

5వ పేజీ తరువాయి



నాయకులు నిరసనల్లో పాల్గొనకుండా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖలోని తెలుగుదేశం నాయకుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు పలువురు టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. టిడిపి పార్టీ కార్యాలయంతో పాటు రుషికొండ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రుషికొండకు వెళ్లే మార్గాల్లో పోలీస్ చెకింగ్‌లు ఏర్పాటు చేశారు. గాయత్రి గీతం విద్యాసంస్థలు సెలవు ప్రకటించారు. విద్యార్థులను కూడా అటువైపుగా వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. రుషికొండ నుంచి బీచ్‌రోడ్ వైపు వెళ్లే పలు మార్గాలను పూర్తిగా మూసివేశారు.



**పోలీసుల వలయంలో రుషికొండ...**

విశాఖలోని రుషికొండ పోలీసుల వలయంలోకి వెళ్లిపోయింది. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌రోడ్‌లో ఎవరిని అనుమతించడం లేదు. అదే సమయంలో విశాఖలోని తెదేపా కార్యాలయంతో పాటు ఆ పార్టీ నేతల ఇళ్ల వద్ద నిఘా పెంచారు. నేతలు బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. పెద్దఎత్తున పోలీసులతో ఆయా నేతల ఇళ్ల వద్ద పహారా కాస్తున్నారు. తెదేపా కార్యాలయం వద్ద 100 మందికిపైగా పోలీసులను మోహరించారు. కార్యాలయం ముందు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలపై ఆంక్షలు విధించారు. అవసరమైతే అరెస్ట్‌లకు 3 భారీ వాహనాలను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ రామారావు, తెదేపా నేత పల్లా శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పలువురు తెదేపా కార్పొరేటర్లు గృహ నిర్బంధంలో ఉన్నారు. తెలుగుదేశం నాయకుడు బండారు అప్పలనాయుడును పోలీసులు స్టేషన్‌కు తరలించారు. మేనత్త ఆస్పత్రిలో ఉందని చెప్పినా వినకుండా తీసుకెళ్లారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత, భైరెడ్డి పోతన్నరెడ్డి తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# తిరుపతి యాత్రికులకు శుభవార్త

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఉత్తరాంధ్ర వాసులకు ఈస్ట్ కోస్టు రైల్వే శుభవార్త చెప్పింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈనెల 30 నుంచి తిరుపతి-శ్రీకాకుళం రోడ్డు వరకూ ప్రత్యేక రైలును ప్రవేశపెడుతున్నట్టు ఈస్ట్ కోస్టు రైల్వే వాల్తేరు డివిజనల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. రైలు నెంబరు 07451 ప్రత్యేక రైలు ఈనెల 30న ఆదివారం రాత్రి 8గంటల 10 నిమిషాలకు తిరుపతిలో బయలు దేరి మరుసటి రోజు 9.50 నిమిషాలకు విశాఖ చేరుకుంటుంది. విశాఖ నుంచి 10 గంటల 10 నిమిషాలకు బయలు దేరి మధ్యాహ్నం 12.30 నిమిషాలకు శ్రీకాకుళం రోడ్డు చేరుకుంటుంది. ఇదే రైలు (07452) తిరిగి 31వ తేదీ సమవారం సాయంత్రం 3 గంటలకు బయలు దేరి సాయంత్రం 5గంటల 15 నిమిషాలకు విశాఖ చేరుకుని మరుసటి రోజు ఉదయం 8 గంటలకు తిరుపతి కి చేరుతుందని వివరించారు. ఈ రైలు చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తుందని ఆయన త్రిపాఠి పేర్కొన్నారు. అంతేగాకుండా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రస్తుతం విశాఖ-తిరుపతిల మధ్య నడుస్తున్న డబుల్‌డెక్కర్ రైలుకు నవంబరు 2వ తేదీ నుంచి డిసెంబరు ఒకటవ తేదీ వరకూ అదనపు బోగీ ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# సమయానికి రాని సచివాలయం సిబ్బంది

## -వడ్డితాండ్రలో లబ్ధిదారులు ఎదురుచూపులు





**సంతబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డితాండ్ర గ్రామ సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. స్థానికంగా ఉండరు సరికదా 11 గంటల సమయం దాటినా కొంత మంది సిబ్బంది హాజరు కాని పరిస్థితి ఉంది. ఇక్కడ సిబ్బంది పనితీరుపై మీడియా బృందం శుక్రవారం చేసిన పరిశీలనలో వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడింది. ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే కాకుండా మరింత చేరువు చేయాలని ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చింది. అయితే వడ్డితాండ్ర సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ఉదయం 11 దాటినా ఫిషరీస్ అసిస్టెంట్, ఎఎన్ఎం తప్ప మిగతా ఎవరు విధులకు హాజరు కాకపోవడం, 11 అయినా సచివాలయం తెరవకపోవడం, సచివాలయానికి వచ్చిన వారిని పట్టించుకోకపోవడం స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అప్పిని రత్నాలమ్మ కొన్ని మంజువేణి, యజ్జల రాములు, తేజేశ్వర్ బెహరాతో పాటు పలువురు వివిధ పనులపై వడ్డితాండ్ర సచివాలయానికి 10 గంటలకు వచ్చి పడిగాపులు కాయగా 11 గంటలకు వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, కంప్యూటర్, ప్రింటర్ మరమ్మతులలో ఉందని పలు కారణాలు చెబుతూ దండుగోపాలపురం సచివాలయానికి వెళ్లమని ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం. ఈ సచివాలయంలో బయోమెట్రిక్ విధానం కూడా తూతూ మంత్రంగానే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సిబ్బంది ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారని, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన లబ్ధిదారులు వారి కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. ఎంతకీ రాకపోవడంతో మరుచటి రోజుకి ఆ పని వాయిదా వేసుకోవడం తప్పడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని కోరుతున్నారు. వడ్డితాండ్ర సచివాలయం 11 గంటల వరకు సిబ్బంది రాకపోవడంతో ఎంపిడిఓ ఉమాసుందరిని వివరణ కోరగా సమయపాలన పాటించకుండా, విధులు సమయానికి సక్రమంగా నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటానని మెమోలు జారీ చేస్తానని తెలిపారు.

# మున్సిపాలిటీలో ఎఈలను నియమించండి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో ఏఈ పోస్టులు ఖాళీగా ఉండడంతో అభివృద్ధి పనులు జరగడం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రాజారావు అర్బన్ హెల్త్ క్లీనిక్ పనులు ఎఐఐబి ప్రాజెక్ట్ పనులు పరిశీలించారు. 14, 15వ ఆర్థిక సంఘం పనులు జరగడం లేదని వెంటనే ఏఈలను నియమించాలని కోరారు. ఈ పర్యటనలో ఇఇ సుగుణాకరరావు, డిఇ సుధాకర్, ఇన్‌చార్జ్ ఎఇ పృధ్వీ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థిని ప్రతిభ



**పాలకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బండారు రామ్‌బాయి రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తోంది. పట్టణం లోని స్థానిక వడమకాలనీకి చెందిన ఈ విద్యార్థిని ఈనెల 21 నుండి 23వరకు ఏలూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో 800 మీటర్ల పరుగుపందెంలో రెండోస్థానం సాధించి పాఠశాల పేరును నిలబెట్టింది. ఈ సందర్భంగా రామ్‌బాయిను పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణతో పాటు ఐటిడిఎ డిపిఒ సతీష్‌కుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గురుబల్లి రవికుమార్‌లు అభినందనలతో ముంచెత్తారు.

# భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి!



**రేగిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.రామ్మూర్తి నాయుడు, సిఐటియు రేగిడి మండల మహాసభలో పిలుపునిచ్చారు. ఉంగరాడ మెట్ట వద్ద జరిగిన మండల మహాసభను ఉద్దేశించి రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ సిఐటియు విజయనగరం జిల్లా 10వ మహాసభలు నవంబర్ 20, 21 తేదీల్లో ఎస్.కోటలో జరుగుతాయని, ఈ మహాసభల్లో జిల్లాలో ఉన్న సమస్యలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, ఉద్యోగ సమస్యలు పరిష్కారానికై ఐక్య ఉద్యమాల వారధి, పోరాటాల సారధి సిఐటియు నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**గార, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని వైఎస్ఆర్ సీపీ నేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం పంచాయతీలో జరిగిన గడపగడపకు వైసిపి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి అర్హులైన పేదలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా, చేయూత, విద్యాదీవెన, విద్యా కానుక వంటి ఎన్నో పథకాలు అందిస్తున్న ఘనత జగన్‌దేనన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొండు రఘురాం, సర్పంచ్ గొలివి వెంకటరమణ, గొండు కృష్ణమూర్తి, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి




**మందస, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేలా సృజనాత్మకతను వెలికి తీసేలా పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్ సంబరాలను మండలంలో గల పట్టణ సిరిపురం ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వారు మండలస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికవుతారని పాఠశాల సైన్స్ విభాగ ఉపాధ్యాయులు ఎస్.సోమనాథం, ఎస్.నారాయణరావు, తనూజ, హరితరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సింహాచలం, భీమారావు, సుశాంత్‌కుమార్, మోహనరావు, ఢిల్లీరావు, శశి, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన పురస్కారం




**వీరఘట్టం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విజయవాడలోని లబ్బిపేట, ఎస్.కన్వన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ బి.విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డును ఉత్తరాంధ్ర సీనియర్ వైకాపా నాయకులు, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య నాయకులు, విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అరుదైన పురస్కారం అందుకున్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవమే దక్కింది. ఆయన ప్రతిష్టాత్మక ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డుకు ఎంపికయ్యి ఈ ప్రాంత గౌరవాన్నే ఇనుమడింపజేశారు. జిల్లా వ్యాప్తంగా రక్తదానాన్ని ప్రోత్సహించడంలో ముఖ్య భూమిక పోషించారు. ఈ బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పెద్దమొత్తంలో విరాళాలను సమకూర్చడానికి కృషి చేయడమే కాకుండా, రక్త దానాన్ని, లైఫ్ మెంబర్లను పెద్దసంఖ్యలో చేర్పించినందుకు 2020-21 సంవత్సరానికి గానూ ఆయన ఈ గౌరవాన్ని పొందారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, మజ్జి పుష్పాంజలి, కుమార్తె మజ్జి సిరి సహస్ర, కుమారుడు మజ్జి శ్రీసాయి, మోహిత్‌లు పాల్గొన్నారు. చిన్న శ్రీనుకు అరుదైన అవార్డు లభించడం పట్ల రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు, అభిమానులు అభినందనలతో ముంచెత్తారు.

# అటవీ హక్కుల చట్టంపై కమిటీ సభ్యులు అవగాహన సదస్సు



**కొత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని మహసింగి గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుంటూ పలు మండలాల్లో గిరిజన రైతులు, గిరిజన మహిళలనే లక్ష్యంగా చేసుకుంటూ పని చేస్తున్న వెలుగు అసోసియేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ శుక్రవారం తమ శిక్షణా కార్యాలయంలో అటవీ హక్కుల చట్టంపై కమిటీ సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో ముఖ్యంగా అటవీహక్కుల చట్టం 2006 సవరించిన నిబంధనలు 2012తోపాటు ఉపాధిహామీ చట్టంతో సంక్రమించిన హక్కులు, బాధ్యతలు, విధులు వాటిని పొందే మార్గాలు ఎలా కాపాడుకోవాలి తదితర అంశాలు అలాగే వీటిలో మహిళల పాత్ర అవకాశాలు గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించినట్లు వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావు, ఏరియా కోఆర్డి నేటర్ ఎ.నాగరాజు, రిసోర్సు పర్సన్ కె.దాసునాయుడు, బి.వెన్నెల, పీసీ టి.మిన్నారావు, సిఒ పార్వతి పాల్గొన్నారు.

# ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ని సందర్శించిన ఎంపీడిఓ, ఈఓపిఆర్‌డి



**సోంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో సగంలో ఆగిపోయిన ఎస్ డబ్ల్యుపిసి షెడ్‌ని స్థానిక ఎంపిడిఓ బి.వెంకటరమణ, ఈఓపిఆర్‌డి వాసుదేవులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని స్థానిక సర్పంచ్, సచివాలయ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లును సూచించారు. ప్రక్కన ఉన్న స్థానిక బిసి హాస్టల్‌ను సందర్శించి అక్కడ గత సంవత్సరం నుంచి పని చేయని బోర్‌ని తక్షణమే మరమ్మతు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాధవరావు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువులకు భరోసాగా రాజేష్



**కవిటి, అక్టోబరు 28ప్రభాతవార్త :** ఐదుగురు పేద విద్యార్థుల చదువులకు భరోసాగా నిలిచారు ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేననేత లోళ్ళ రాజేష్.ఇటీవల కాలంలో ఇసుకలపాలెం సర్పంచ్ బైపల్లి ఈశ్వరరావు కుమారుడు బైపల్లి హర్షిత్ జ్ఞాపకార్థం ఈ పేద విద్యార్థులకు భరోసా కల్పిస్తున్నట్లు రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురువారంనాడు కవిటి కళ్యాణి విద్యాసంస్థల్లో చదువుతున్న ఐదుగురు పేద విద్యార్థుల చదువులకుగాను 50వేల రూపాయిల చెక్కును ప్రిన్సిపాల్‌కు అందించారు.ఇకపై ప్రతి ఏటా ఐదుగురు పేద విద్యార్థుల చదువులకు తాను భరోసాగా నిలిస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో జనసేన రాష్ట్ర జాయింట్ కార్యదర్శి బైపల్లి ఈశ్వరరావు,దాలయ్య,కాళీలతోపాటు పలువురు జనసేన సైనికులు,ప్రతినిధులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# బూర్జ మండలంలో ప్రతి గ్రామం అభివృద్ధి చేయడమే లక్ష్యం



**బూర్జ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బూర్జ మండలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని, గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయడమే గడపగడపకూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆమదాలవలస ఎంఎల్ఎ, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. శుక్రవారం బూర్జ మండలం పెద్దపేట సచివాలయ పరిథిలో జగన్నాధపురం, బొమ్మిక గ్రామంలో బూర్జ మండల వైసిపి క్యాడర్‌తో కలసి స్పీకర్ నిర్దేశిత గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమంలో హాజరై అక్కడ ప్రజా సమస్యలపై ఆరా తీశారు. గత మూడున్నర సంవత్సరాలుగా సిఎం జగన్మోహనరెడ్డి చేపట్టిన పలు జనరంజిక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలుపై అవగాహన పరిచారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపిపిలు బుడుమూరు సూర్యా రావు, కరణం కృష్ణంనాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మిడి రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక ఎంపిటిసి ఖండాపు నవీన, స్థానిక నాయకులు వావిలపల్లి గోవిందరావు, దుప్పాడ వెంకటనాయుడు, సవర బాపన్న, రామారావు, ఆనందరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# అసంపూర్తి రైల్వే వంతెనను పూర్తిచేయండి : ఎంపి రామ్మోహన్‌నాయుడు



**కవిటి,అక్టోబరు 28ప్రభాతవార్త :** మండలం బెలగాం పంచాయితీ జాడుపూడి ఆర్ఎస్‌లో అంసపూర్తి రైల్వే బ్రిడ్జను తక్షణమే పూర్తిచేసి న్యాయం చేయాలంటూ ఎంపి రామ్మోహన్‌నాయుడుతోపాటు బెలగాం, జాడుపూడి ఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రతినిధులు గురువారంనాడు భువనేశ్వర్‌లోగల డిఆర్ఎం రింకేయేశ్రామ్‌కు వినతిపత్రం అందించి ఇక్కడ సమస్యలు వివరించారు.అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే దీనిపై పూర్తి వివరాలు సేకరించి ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో జాడుపూడి,బెలగాంకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 31న జీ తెలుగులో ప్రారంభం కానున్న అమ్మాయిగారు ధారావాహిక

**అరసవల్లి అక్టోబర్ 28 ప్రభాత వార్త :** అందరినీ ఆకట్టుకునే కథాంశం విశాఖపట్నం తండ్రి ప్రేమ కోసం తప పడే కూతురు, కూతురిని దూరంగా పెట్టే తండ్రి సన్నివేశాలతో అందరినీ ఆకట్టుకునే విధంగా విభిన్న కథాంశంతో అమ్మాయిగారు అనే సరికొత్త ధారావాహిక సీరియల్ ఈ నెల 31న జీ తెలుగులో ప్రారంభం కానున్నదని జీ నిర్వాహకులు తెలిపారు. నేటితరం తండ్రి కూతురు అనగానే అందరికీ గుర్తుకు వచ్చే సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుమార్తె సితార లాంచ్ ప్రోగ్రాంలో డైలాగ్స్ చెప్పారు.

శ్రీకాకుళం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 29 అక్టోబర్ 2022

# టీడీపీ మాజీ మంత్రి కళా వెంకటరావు హౌస్ అరెస్ట్



**రాజాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రాజాంలో కళా వెంకటరావు హౌస్ అరెస్ట్ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అప్పుడు 1977లో ఎమర్జెన్సీ ప్రకటించారు. మళ్లీ ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమర్జెన్సీ అమలవుతుంది. ప్రభుత్వాన్ని జగన్మోహన్‌రెడ్డిని ఓటమి రూపంలో బంగాళాఖాతంలో పడేసే పరిస్థితి వస్తుంది. ఇందిరాగాంధీ టైంలో ఎమర్జెన్సీ పరిస్థితి చవిచూసింది నువ్వు కూడా చవి చూస్తావ్ ఇంకా చీ అనే రోజులు వస్తాయి. విశాఖపట్నం ఒక అందాల సిటీ రిషికొండనుపాడు చేసి విశాఖ అందాలను విఘాతం చేస్తున్నారు. విశాఖ భూములను మీహెచ్ మేన్లు ఆక్రమించారు. ప్రభు త్వం భూములన్ని మొత్తం దోచేశారు. ఏం చేసినా ప్రజాస్వామ్యం కోసం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ పోరాడుతుంది. మీరు వెలిగే సూర్యుడిని అరచేత్తో అడ్డుకోలేరు తాటాకు చప్పులకు పోలీస్ టోపీలకు భయపడేది లేదు. మూడు పువ్వులు, ఆరు కాయలు కోసం నువ్వు ఎప్పుడు ఎన్నికలకు వచ్చినా నీ దుంప తీస్తారు, నీ అంతు చూస్తారు.

# గోప్యంగా నాడు-నేడు పనులపై సమావేశం



**ఆమదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులపై సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గోప్యంగా నిర్వహించారు. సచివాలయ పరిధిలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్‌పిలతో కలిపి నిర్వహించిన ఈ సమావేశంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో నిర్వహిస్తున్న పనులు అధికారుల పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నట్లు పలువురు ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న పనులు సకాలంలో నిర్వహించకపోవడం వలన తరగతులకు అంతరాయం కలుగుతుందని పలువురు అంటున్నారు. పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పనులు గ్రామస్థాయిలో నిర్వహించడం వలన నాణ్యత ప్రమాణాలు అంతంత మాత్రమే చెప్పుకోవచ్చును. పాఠశాలలో చేపట్టి నాడునేడు పనులపై విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే పలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు.

# చైత్రకు అభినందించిన ఆశ్రమ నిర్వాహకులు



**కంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కంచిలి ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె చైత్రకు వానప్రస్థ ఆశ్రమంలో పలువురు ఆశీర్వదించారు. చిన్నారి చైత్ర జన్మదినం సందర్భంగా కంచిలి మండలం తలతంపర గ్రామం వద్ద వానప్రస్థాన ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, అభాగ్యులకు చైత్ర కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రతి వృద్ధులకు, అభాగ్యులకు మిఠాయిలు, పళ్లతో పాటు చలికాలం సందర్భంగా దుప్పట్లు, స్టీల్‌ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారికి ఆశీర్వదిస్తూ జన్మదిన పండుగను అనాథల వద్ద చేసుకోవడం గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టెక్కలి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సీఎం సమీక్ష



**టెక్కలి, అక్టోబర్28 ప్రభాతవార్త** తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి టెక్కలి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిఎంతో టెక్కలి పట్టణంలో బాగా త్రాగునీటి కొరత ఉన్నందున ఇంటింటికి కొళాయి కనెక్షన్లు కల్పించాలని వాటికి నిధులు మంజూరు చేయాలని సుమారు మూడు నాలుగు కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందని వారికి సిక్స్ స్టెప్ వాల్యుడేషన్ చేస్తున్న సచివాలయ పరిధిలో ఆన్‌లైన్ కారణాలు తొలగించడం లేదు కావున లబ్ధిదారులకు నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వ పథకాలు అందడం లేదని వారికి అవకాశం కల్పించాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో రాష్ట్ర కళింగ కోమటి కులస్తులకు వసతి సముదాయానికి స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పని చేస్తున్న పలువురు డాక్టర్లు దూరప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల వారు సెలవు పెట్టి ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నందున, ఎవరు ప్రాంతాల్లో పని చేస్తున్న డాక్టర్లు ఆయా ప్రాంతాల్లో కొనసాగించాలని తద్వారా ప్రభుత్వం చేపట్టిన వైద్యంపై మంచి ఫలితాలు అందుతాయని ప్రజలకు కూడా సహాయం చేసినట్టు ఉంటుందని, రోగులకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ విషయాలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ వీటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చియున్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేనివి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాశీబుగ్గ డిఎస్పీ శివరామిరెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండలం జర్జంగి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాఠశాల నుంచి అన్నెపుపాపారావు వీధి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం జీవించి మరణించే ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టారని ఆ సమయంలో ఎంతో మంది సైనికులు అమరులయ్యారని, ఆరోజులు పురస్కరించుకుంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధులను స్మరించుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట సిఐ రాము, స్థానిక ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, గ్రామపెద్దఅన్నెపు రామారావు, పోలీసులు చింతాడ దుర్గారావు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి



**సాలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు శక్తిని మించి ఆపరేషన్లు చేయించుకున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం ఉదయం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొర నివాసం వద్ద ఉన్న క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరు చేసిన చెక్కులను లబ్ధిదారులకు రాజన్నదొర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ చేసుకుని ఎంతో మంది ఆరోగ్యం జీవిస్తున్నారని సిఎం జగన్ ఎప్పుడు పేదల గురించి ఆలోచిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మక్కువ గ్రామానికి చెందిన నారం శెట్టి మనీషాకు మూడు లక్షలు, సాలూరు పట్టణ బంగారు కాలనీకి చెందిన పొలిశెట్టి పద్మకుమారికి 60 వేలు అలాగే కన్నంపేట గ్రామానికి చెందిన నక్క ల్మోణకు 70 వేలు రూపాయలు చెక్కును డిప్యూటీ సిఎం చేతుల మీదుగా అందించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుర్తుతెలియని యువకుడు హత్య...?



**బొబ్బిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో కలవరాయి పంచాయితీ పరిధిలో గుర్తితెలియని యువకుడు హత్యకు గురయ్యాడు. శుక్రవారం బొబ్బిలి మండలం కలవరాయి పోడు భూములులలో నేల బావిలో గుర్తు తెలియని శవం ఉన్నట్లు విఆర్ఓ లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేసారు. దీనితో బొబ్బిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్సై జ్ఞాన ప్రసాదులు, సత్యనారాయణ, ఎస్సై సన్యాసిరావు.తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డిఎస్పీ మెహనరావు పరిశీలించాక నేలబావిలో మెడకు సర్వేరాయి కట్టి కాళ్ళ కట్టేసి ఉన్న గళ్ళ షర్టు ఆఫ్ లిక్కరు వేసుకొన్న సుమారు(25)ఉన్న యువకుని శవం ను బయటికితీసి శవపంచనామ చేసి అక్కడే పొలంలో పూడ్చి పెట్టారు.దీనిపై కేసు నమోదు చేసి ధర్యాప్తుచేస్తామని డిఎస్పీ మెహనరావుతెలియజేసారు.ఈకార్యక్రమంలో కలవరాయి గ్రామ సర్పంచ్ బొత్స నటరాజు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవాలు

**పార్వతీపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి యువజనోత్సవాలను నవంబర్ 18వ తేదీన నిర్వహిస్తుననట్లు యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బి.రామానందం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యువజనోత్సవాల్లో భాగంగా జానపద నృత్యాలు, జానపదగీతాలు, ఒన్ యాక్ట్‌ప్లే (హిందీ/ఇంగ్లీషు), వకృత్వ పోటీలు సాంప్రదాయ గాత్రం, సాంప్రదాయ నృత్యాలు మణిపురి ఒడిసా భరతనాట్యం, కూచిపూడి, కథక్, సాంప్రదాయ వాయిద్యాలు, పిల్లనగ్రోవి, వీణ, సితార తదితర సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో 15-29 సంవత్సరాల మధ్య వయస్సున్న యువతీయువకులు సఖిగ్రూఉలు పాల్గొనవచ్చని ఆయన చెప్పారు.మరిన్ని వివరాలకు 8247554334కు సంప్రదించాలన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి!



**శృంగవరపుకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవర నుంచి తాటిపూడి వెళ్లే ప్రదాన రహదారిలో జాతీయ రహదారికి సంబంధించి రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి అదే విధంగా కాలువ పనులు కూడా జరుగుతున్నాయి. అయితే పనులు జరుగుతున్న ప్రదేశం వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదు దీంతో వాహనాల రాకపోకలలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రివేళల్లో నానా ఇబ్బందులు పడుతున్నామని వాహనాల రాకపోకలు సాగిస్తున్న డ్రైవర్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రాకపోకలలో ఏ సమయంలో ఏం జరుగుతుందేమోనని వాహనదారులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బొడ్డవర సమీపంలో ఎమ్మెల్సీ రఘురాజు నివాసం దగ్గరలో జరుగుతున్న కాలువ మరమ్మతులు పనులు వద్ద బారీ లోడ్‌తో లారీ వెళుతూ పక్కకు ఒరిగి పెనుప్రమాదం నుంచి బయట పడింది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి పనులు జరుగుతున్న ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## విద్యార్థులతో ఓపెన్ హౌస్ పొగ్రాం



**రామభద్రపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విద్యార్థులకు ఆయుధాలపై రామభద్రపురం పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ సురేంద్ర నాయుడు గురువారం అవగాహన కల్పించారు. పోలీసులు వాడే ఆయుధాలు, వాటి పేర్లు, అవి వాడిన తీరు, అవి ఎలా పని చేస్తాయి, ఎటువంటి జాగ్రత్త తీసుకోవాలో వివరించారు. పోలీసులు విధులు ఎలా ఉంటాయో వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హౌస్ అరెస్టు!



**కొత్తవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విశాఖపట్నంలో జరిగే నిరసన కార్యక్రమానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలజీ అప్పల రాంప్రసాద్ వెళ్ళేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తమ నివాసం వద్దనే స్థానిక పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గజపతినగరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** గంట్యాడ మండలంలోని నరవ గ్రామానికి చెందిన సుంకరి శంకర రావుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.75 వేలు ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పీటీసీ, ఎఎంసి ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఎల్.ఎన్ రాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ పి.నారాయణమూర్తి ఎస్.సి సెల్ అద్యక్షులు జైహిందకుమార్, నరవ సర్పంచ్ బాస్కరరావులు పాల్గొన్నారు.

## నేడే హజరత్ ఖాదర్ బాబా 126వ జయంతోత్సవం

**- భారీ అన్నసమారాధన**

**- ఘనంగా ఏర్పాట్లు : ముతవల్లి డా.ఖలీల్ బాబు**



**విజయనగరం (ప్రభాతవార్త) :** సూఫీ సెహన్షా ఆధ్యాత్మిక చక్రవర్తి హజరత్ సయ్యద్ ముహమ్మద్ బాబా కాదర్ వలి 126వ జయంతోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించ నున్నట్లు ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి (ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షా తాజ్ ఖాదరీ సాబరీ తెలిపారు. ఖాదర్ బాబా ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బాబామెట్ట దర్గా దర్బార్ షరీఫ్‌లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది ఖాదర్ వలి బాబా భక్తులు, ఆయన ప్రియ శిష్యులు హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా శిష్య బృందం ఈ వేడుకలకు విచ్చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జయంతోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఖాదర్ బాబా దర్గాలో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు జరుగుతాయని చెప్పారు. సాయంత్రం ఆరు గంటల నుంచి దర్బార్‌లో ప్రత్యేక వేడుకలు, భారీ కేక్ కటింగ్‌తో పాటు, ఏడు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వేలాది మంది భక్తులకు, ప్రజలకు భారీ దివ్యన్న సమారాధనను నిర్వహించనున్నట్టు తెలిపారు. భక్తులు, స్థానిక ప్రజలతో పాటు అనేక మంది ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారు లకు ఖాదర్ బాబా జయంతోత్సవ వేడుకలకు ఆహ్వానించినట్టు దర్గా, దర్బార్ ధర్మకర్త ఖలీల్ బాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని బాబా వారి దివ్యశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు.

## టిడిపి కురుపాం నాయకులు విశాఖలో అరెస్టు!



**కురుపాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విశాఖపట్నంలో గల రుషికొండ వద్ద టిడిపి నాయకులు తలపెట్టిన నిరాశ కార్యక్రమానికి వెళుతున్న కురుపాం టిడిపి నాయకులు విశాఖ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. విశాఖ వద్ద గల రుషికొండ పూర్తిగా అక్రమాలకు గురైందని దీనిని రక్షించుకునేందుకు ఉత్తరాంధ్ర పరిరక్షణ కమిటీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి హాజరు అవుతున్న తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధి కోలా రంజిత్‌కుమార్‌లను విశాఖ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అదిష్టానం పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి వెళుతున్న కార్యకర్తలను నాయకులను అరెస్టు చేయటం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయటమే అన్నారు. ఇది అన్యాయమన్నారు.

## రైతుభరోసా కేంద్రాల్లో ఇక్రాప్ జాబితాల ప్రదర్శన



**పాచిపెంట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలంలో గల రైతుభరోసా కేంద్రంలో ఇక్రాప్ జాబితాలు ప్రదర్శన చేసినట్లు వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో గొట్టురు పంచాయతీ పరిధిలో గల కుడుమూరు రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖాధికారులతో సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు, రైతు ఇకెవైసి పూర్తయిపోయిన రైతులకు తమ పంటల వివరాలు తెలియాలనే ఉద్దేశ్యంతో అలాగే ఏవైనా తప్పులు జరిగిఉంటే సరిదిద్దుకునే చివరి అవకాశం ఈ పంట నమోదు చేసిన రైతుల జాబితాలను రైతుభరోసా కేంద్రంలో సిద్ధం చేసి ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ జాబితాలను పరిశీలించి తప్పులు ఉన్నట్లయితే గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలని కోరారు. ఇ-పంట నమోదు ఆధారంగనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో జరుగూయని పంటల బీమా పంట నష్టపరిహారాలు చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఇ పంట నమోదులో విస్తీర్ణం గాని నీటి సదుపాయ వివరాలు గాని పంటల వివరాలలో గాని తప్పులు దొర్లినట్లయితే వాటిని సరిదిద్దుకునే ఆఖర అవకాశమే ఈ సోషల్ ఆడిట్ అని కాబట్టి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వై.కె.ఘూర్గ్ సేవలు ప్రశంసనీయం



**గరివిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ గర్భాం మైనింగ్ విభాగంలో జిఎంగా పనిచేస్తూ ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న వై.కె.ఘూర్గ్‌కి శుక్రవారం ఘన సత్కారం జరిగింది. మైన్ అదికారులు, ఉద్యోగులు కార్మికులు ఘూర్గ్‌ని దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. గర్భాం మైన్స్, సారిపల్లి సాండ్‌మైన్స్ మేనేజర్ వివేకానంద విజయ్ వివేకానంద నేతృత్వంలో సహ ఉద్యోగులు జిఎం ఘూర్గ్‌ని సన్మానించి ఆయన సేవల్ని కీర్తించారు. గత 30 ఏళ్ళుగా స్టీల్ ప్లాంట్‌కు అమూల్యమైన సేవల్ని అందించిన ఆయన ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుని ఆదర్శ జిఎంగా నిలిచారని వక్తలు కీర్తించారు. స్ఫూర్తి వంతమైన సేవలు అందించిన ఘూర్గ్ నేటితరం ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తారని వక్తలు పేర్కొన్నారు. వీడ్కోలు సత్కర కార్యక్రమంలో శ్రామిక వర్గం, ఉన్నతోద్యోగులు, సహోద్యోగులు ఆయన సేవలు శ్లాఘనీయమన్నారు. పుష్పగుచ్ఛాలు అందించి అబినందనలతో ముంచెత్తారు.

## వల్లూరు గ్రామ సచివాలయ భవనానికి ప్రారంభోత్సవం



**నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త :** మండలంలోని వల్లూరు గ్రామ సచివాలయ భవనానికి గ్రామ సర్పంచ్ పంచాది జయలక్ష్మి శుక్రవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. పాత భవనంలో నిర్వహణకు పలు సమస్యలు ఎదురుకావడం వల్ల సిబ్బంది ఇటీవల కొత్త భవనంలో కార్యాలయ నిర్వహణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా భవనంపై అంతస్తుకు సర్పంచ్ జయలక్ష్మి, తదితరులు కొబ్బరి కాయలు కొట్టి అడుగు పెట్టారు. అలాగే ప్రత్యేక గదులకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ లెంక నాగేశ్వరి మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించి గ్రామ సమస్యలు పరిష్కరించడం ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని అన్నారు. అయితే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి గాని, సిబ్బంది గాని పాల్గొనకపోవడం వారి నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు లెంక సన్యాసిరావు, పంచాది జగన్నాధం, పంచాది రామునాయుడు,మంగం శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామ వైసిపి నాయకుడు కంది శ్రీను విలేకర్లతో మాట్లాడుతూ త్వరలో ఈ భవనానికి ఎంఎల్‌ఎ, జెడ్‌పి ఛైర్మన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయాలని నిర్ణయించామని, ఈ సమయంలో సర్పంచ్ ఆకస్మికంగా ప్రారంభోత్సవం చేయడం విచారకరమని అన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
శనివారం, 29 అక్టోబర్ 2022

### మంచినీటి సరఫరాపై
## అధికారపార్టీ పాలకవర్గ సభ్యులు ధ్వజం





**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** నగరంలో మంచినీటి సరఫరాపై అధికార పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉందని, పైప్‌లైన్ లీకేజీ ద్వారా మంచినీరు వృధాగా పోతోందని వారు చెప్పారు. శుక్రవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంచినీటి సరఫరాపై వైఎస్‌ఆర్‌సీపీ నగర అధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యులు ఆశపు వేణు, కార్పొరేటర్లు ఎస్‌వివి రాజేష్, మీసాల రమాదేవి, అల్లు చాణక్య మండిపడ్డారు. నగరంలోని 50 డివిజన్లలో మంచినీటి సరఫరా అస్తవ్యస్థంగా ఉందని, ఫలితంగా ప్రజలు మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించి మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ తాగునీటి పంపిణీలో జాప్యం, ఇతర నిర్వహణా లోపాలు ఎందుకు జరుగుతున్నాయో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఎంసి ఇఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ నెల్లిమర్ల, మదుపాడ రిజర్వాయర్ ద్వారా నగరానికి మంచినీటి పంపిణీ జరుగుతుందన్నారు. అయితే మదుపాడ రిజర్వాయర్ నుంచి వస్తున్న నీటి పంపిణీలో ఒక్కొక్కసారి సాంకేతికపరమైన ఇబ్బందులు జరుగుతున్నాయని, వీటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 40 అంశాలను అజెండాలో పొందుపరచగా రెండు అంశాలు మినహా మిగతా వాటిని సమావేశం ఆమోదించింది. ఇందులో ఒక అంశాన్ని తిరస్కరించగా మరో అంశాన్ని వాయిదా వేశారు. అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో రెండు అంశాలను ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతిదేవి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రతిపక్ష సభ్యురాలు అడిగిన ప్రశ్నకు
## సమాధానం ఇవ్వని అధికారులు

**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) :** గాజులరేగలో డయేరియా వ్యాప్తి చెంది 25 మంది అస్వస్థతకు గురవ్వగా మరో వ్యక్తి మృతి చెందారని, కేవలం మంచినీటి సరఫరా కలుషితం కావడం వల్లే ఈ విధంగా జరిగిందని తెలుగుదేశం పార్టీకి చెందిన 40వ వార్డు కార్పొరేటర్ కర్రోతు రాధామణి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణ నివారణా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అయితే సమావేశంలో ఉన్న కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడుకానీ, మున్సిపల్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు కానీ సమాధానం ఇవ్వకపోవడం విశేషం. అదేవిధంగా గాజులరేగ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ కూడా ఏమాత్రం బాగోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని సమావేశం దృష్టికి ఆమె తీసుకువెళ్లారు. దీనిపై సమాధానం చెప్పవలసిన అధికారులు నోరు మెదపకపోవడం దారుణం. నాలుగైదు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా జరుగుతోందని, రంగుమారిన నీరు సరఫరా జరగడం వల్ల ప్రజలు త్రాగలేక ఇబ్బందులు పడుతున్నారని కొంతమంది రోగగ్రస్తులు అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్ల నిర్వహణ కూడా అస్తవ్యస్థంగా ఉందని, వీధిలైట్లు వెలగకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె కోరినప్పటికీ అధికారులు స్పందించలేదు.

## జెడ్‌పి ఛైర్మన్‌కు రెడ్‌క్రాస్ అవార్డు




**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు రెడ్‌క్రాస్ అవార్డు లభించింది. విజయవాడలో శుక్రవారం రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డును శ్రీనివాస రావు అందుకున్నారు. ఈ అరుదైన పురస్కారాన్ని పొందిన ఆయనకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు అభినం దనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రక్తదానాన్ని ప్రోత్సహించడంలో శ్రీనివాసరావు ముఖ్య భూమిక పోషించారు. అంతేకాకుండా చీపురుపల్లిలో సుమారు రూ.80 లక్షలతో నిర్మితమవుతున్న బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు జెడ్‌పి ఛైర్మన్ కృషి చేశారు. ఈ బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పెద్ద మొత్తంలో విరాళాలను సమకూర్చడానికి కృషి చేయడమే కాకుండా రక్తదానాన్ని, లైఫ్ మెంబర్లను పెద్ద సంఖ్యలో చేర్పించినందుకు 2020-21 సంవత్స రానికిగాను ఆయన ఈ గౌరవాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్‌కు గ్రాడ్యుయేషన్ పట్టా



**విజయనగరం (ప్రభాత వార్త) :** విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో జరిగిన 16వ గ్రాడ్యుయేషన్ డే (పట్టా ప్రధానోత్సవ కార్యక్రమం)లో ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీలో పట్టభద్రుల పట్టాను అందుకున్నారు. ఛైర్మన్ ఎన్‌ఎబిహెచ్ అండ్ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ డాక్టర్ మహేష్ వర్మ, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డీన్ డాక్టర్ రబీంద్ర ఎస్ నాయక్, గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ ఎం.శ్రీభరత్, గీతం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు, గీతం వైస్ చాన్సలర్ డాక్టర్ గీతాంజలి చేతుల మీదుగా పట్టా ప్రధానోత్సవం జరిగింది.

## టీడీపీ నేత బుజ్జికి సన్మానం

నక్కపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక డి.ఆర్.బి.దుర్గాభవానీ పీఠంలో శుక్రవారం పలువురిని ఘనంగా సత్కరించారు. శుక్రవారం దుర్గా భవానీ పీఠాన్ని ఉపమాక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ సతీష్, టీడీపీ నేత కొప్పిశెట్టి బుజ్జి, అయ్యప్ప దీక్షాపరులు కొప్పిశెట్టి హరిబాబు (డీలర్), ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి సత్యనారాయణ, నరిశే దిలీప్, మామిడి నూక రాజు, ఎన్ని నాగు, గోర్స సురేష్ తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి బుజ్జి, బ్యాంకు మేనేజర్ సతీష్, అయ్యప్ప దీక్షా పరులు సత్యనారాయణ, హరిబాబులను గురు భవానీ దవరసింగి రాంబాబు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. పీఠం దర్శించుకోవడం వల్ల ఆనందంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## బలపం పంచాయితీ సమస్యలు పరిష్కారానికి స్పందనలో ఫిర్యాదు

### ఎంపిటిసి సభ్యురాలు మచ్చమ్మ, సర్పంచ్ రమేష్ నాయుడు

చింతపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త



బలపం పంచాయితీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలని పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి నిర్వహించిన స్పందనలో ఎంపిటీసీ సభ్యురాలు బచ్చెల మచ్చమ్మ, సర్పంచ్ రమేష్ నాయుడు లిఖితపూర్వకంగా స్పందనలో ఫిర్యాదు చేశారు. గడిచిన 15 ఏళ్లుగా అనేక సమస్యలతో బలపం పంచాయితీ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 15 ఏళ్ల పాటు సర్పంచ్ లేకపోవడంతో అభివృద్ధి చేయలేమంటూ ప్రభుత్వాలు పాలకులు అధికారులు సాకులు చెప్పు కుంటూ కాలం గడిపేస్తున్నారని, నేడు రాజ్యాంగబద్ధంగా సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించి ఆ పంచాయితీ సమస్యలు పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని పాడేరు ఐటిడిఏ అధికారులు తమకు సహాయ సహకారాలు అందించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అటు కోరుకొండ కేంద్రం నుంచి జోహారు వరకు, ఇటు కోరుకొండ నుంచి బురద మామిడి, తూరు మామిడి, బూరుగుబయులు, వీరవరం, కుడుములు, సుర్తిపల్లి, కొత్తపూరు వరకు అదేవిధంగా కోరుకొండ నుండి చెరువూరు, దిగజనభ, ఎకజనభ, లమడంపల్లి అదే క్రమంలో చెరువూరు, తడ్డపల్లి, సబ్బపల్లి గిల్లల బంధ, లాసేరు వరకు రాళ్లగడ్డ కేంద్రం నుంచి గుంజివీధి, మండిపల్లి, తోకపాడు, తూరుమామిడి, గొడుగుమామిడి వరకు రహదారి నిర్మాణం చేపడితే రహదారి రవాణాతో పాటు విద్యా వైద్యానికి ఎంతో సులభతరంగా ఉంటుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా బలపంగి పంచాయితీలలో అవసరమైన ప్రాంతాలలో జియో సెల్ టవర్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. అదే క్రమంలో తమ పంచాయతీలో విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రంగా ఉంటుందని ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించి నిరంతరం విద్యుత్తు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బలపం పంచాయితీ ప్రజలకు నిత్యావసరాలు, బియ్యం నిలువ చేసుకునేందుకు జిసిసి గోడౌన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రస్తుతం జీసీసీ సరుకులు నిలువ చేసే అద్దె భవనం మరమ్మతులకు గురైందన్నారు. అంబులెన్స్ వాహనం తరచు మరమ్మతులకు గురవడంతో అత్యవసర రోగులు గర్భిణీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నూతన అంబులెన్స్ మంజూరు చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఏర్పాటు చేసిన నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి చింతపల్లి మీదుగా కోరుకొండ వరకు బస్సు సౌకర్యం రద్దు చేయడంతో అత్యవసర నిత్యవసర సమయాలలో రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి చింతపల్లి మీదుగా కోరుకొండ వరకు నర్సీపట్నం డిపో నుంచి బస్సు సర్వీస్ పునరుద్ధించాలని పిఓను కోరారు. వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన బలపం పంచాయితీని ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు అధికారులంతా సన్నద్ధమవుతున్నారని ప్రజాప్రతినిధులుగా మీరు ధైర్యంగా ఉండాలని, రాబోవు మూడు నెలలలో అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి నిర్వహించేందుకు కార్యచరణలు సిద్ధం చేస్తున్నామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు బచ్చల బాబురావు, వార్డు సభ్యులు బచ్చెల చిట్టిబాబు, గెమ్మెలి చిట్టిబాబు, వంచురభు ఆనందరావు పలువురు పాల్గొన్నారు.

## కోక్ ఒవేన్‌లో 3 మిలియన్ పార్క్‌ప్రారంభం



విశాఖపట్నం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

స్వచ్ఛత 2.0 ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశాఖ ఉక్కు కర్మాగారంలో కోక్ ఒవేన్ లో 3 మిలియన్ పార్క్‌ప్రారంభం నుంచి 3 మిలి యన్ కోక్ ఒవేన్ పుషింగ్స్ దాటిన సందర్భంగా 3 మిలియం పార్క్‌గా నామకరణం చేశారు. అలాగే బ్లాస్ట్ ఫర్నేస్ 3 దగ్గర స్వచ్ఛత ఉద్యాన్ పార్కుని కూడా విశాఖ ఉక్కు సిఎండి అతుల్ భట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో విశాఖ ఉక్కు కర్మాగారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఏకె సక్సే నా, వర్క్స్ ఇన్‌చార్జి, చీఫ్ జనరల్ మేనేజర్ అభిజిత్ చక్రవర్తి, మెయింటనెన్స్ అండ్ ఐరన్ చీఫ్ జనరల్ మేనేజర్ బికె మొహంతి, కోక్ ఒవెన్ హెచ్‌సీడీ ఎస్.ఎన్.సింహ్, బిఫ్ హెచ్‌ఓడి రం జన్ మొహంతీ అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు. అతుల్ భట్ మాట్లాడుతూ స్వచ్ఛత స్పెష ల్ క్యాంపెయిన్ 2.0లో భాగంగా యావత్ విశాఖ ఉక్కు కర్మాగారం ప్లాంట్‌లోను, దేశ వ్యాప్తంగా ఉన్న విశాఖ ఉక్కు మార్కెటింగ్ ఆఫీసులోను, మైన్స్ ఆఫీసులలోను అనేక స్వచ్ఛతా కార్యక్ర మాలు చేపట్టామన్నారు. అత్యంత తక్కువ సమయంలో బ్లాస్ట్ ఫర్నస్, కోక్ ఒవేన్ విభాగ సిబ్బం ది అందమైన పార్కులు తయారు చేసినందుకు అతుల్ భట్, సక్సేనా అభినందించారు.

## వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

జి.మాడుగుల, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మహిళా పోలీసులు నాటు సారాపై ఉక్కుపాదం మోపారు. సుమారు వెయ్యి లీటర్ల పులుపు (బెల్లం ఊట)ను ధ్వంసం చేసి సారా తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని వంతల పంచాయితీ కేంద్రంలో రహస్యంగా భూమిలో దాచిన పులుపును మహిళా పోలీసులు శుక్రవారం వెలికి తీసి పారబోశారు. గ్రామంలో ఎవరైన సారా తయారీ చేస్తే చర్యలు తప్పవని గ్రామస్తులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు కోటేశ్వరి, నూకరత్నం, కల్పన, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## గ్రామాలకు రహదారి వెంటనే మంజూరు చేయాలి

### పాడేరు ఐటిడిఏ ఆవరణలో సర్పంచ్ ముర్ల సత్యవతి డిమాండ్

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలంలో అమ్మవారు దారకొండ పంచాయితీ పరిధిలో గొల్లపల్లి, పెబ్బంపల్లి, తడక పల్లి గ్రామాలకు రహదారి కల్వర్టులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరుతూ అమ్మవారి దారకొండ పంచాయితీ సర్పంచ్, ముర్ల సత్యవతి, వైస్ సర్పంచ్ చంటిబాబు ఆ ప్రాంత ప్రజలతో కలిసి పాడేరు ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణను కలిసి దరఖాస్తు అందించారు. ఈ మేరకు వైస్ సర్పంచ్ ముర్ల చంటిబాబు మాట్లాడుతూ మూడు గ్రామాలలో సుమారు 850 మంది జానాభా కలిగి ఉన్నారని బ్రిడ్జి లేక వర్షాకాలంలో ప్రజల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడి చాలా ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. గత మూడు నెలలుగా కురిసిన వర్షాల కారణంగా వాగులు ఉప్పొంగి వెలుసూరి లక్ష్మయ్య, కృష్ణమూర్తిలు అనే ఇద్దరు గిరిజనులు గెడ్డదాటికి కొట్టుకుపోయి, ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రహదారి కల్వర్టులు మంజూరు చేసి ప్రమాదాల బారి నుండి గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కనీస మౌలిక సదుపాయాలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అందుకు ఉదాహరణ మా గ్రామాలేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి రహదారి మంజూరు చేయాలని కోరుతూ పాడేరు ఐటిడిఏ నందు డిమాండ్ చేశారు. సూపర్ సర్పంచ్ ముర్ల రామారావు, వండలం చిన్నబ్బాయి, లోచలి బుజ్జిబాబు, పొత్తూరు కొండబాబు, ముర్ల నాగేశ్వరరావు, కొరబు చంటిబాబు, కృష్ణ, బాబూరావు, ప్రసాద్, నాగరాజు, సోమలింగం, వెంకటేష్, చిట్టిబాబు మల్లేష్, పాల్గొన్నారు.

## పిల్లల వైద్య నిపుణులు నంబాల మృతి

మాధవధార, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మాధవధారలో శుక్రవారం సాయంత్రం తన నివాసంలో ఉన్న పిల్లల వైద్య నిపుణులు డా.నంబాల రాంప్రసాద్(50) గుండెపోటు కారణంగా అకస్మాత్తుగా మరణించారు. ఉచిత వైద్య సేవలతో పేదలకు వైద్యసేవలు అందించేవారు. అతని భార్య డా.భూలక్ష్మి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో పని చేశారు. ఆయన మృతి తీరనిలోటని అన్నారు. ప్రస్తుతం ఆమె మెడికోవర్ ఆసుపత్రిలో గైనకాలజిస్టుగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామ స్తులు డా.నంబాల మృతిని జీర్ణించుకోలేకపోయారు.

## లంకపాకలు పంట పొలాలను పరిశీలించిన ఏవో మధుసూదన్ రావు

### రైతులెవరు అపోహలకు గురి కావద్దు: ఏవో

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో లంకపాకలు గ్రామంలో వరిపొలాలను గూడెంకొత్తవీధి వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరిలో అగ్గి తెగులు, ఆకుముడత పురుగు ఆశించినట్లు గుర్తించడం జరిగిందని రైతులు వరిలో అగ్గి తెగులు నివారణకు గాను ట్రైసైక్లోజోల్ 0.6 గ్రామ్స్ ఒక లీటరు నీటికి, ఆకు ముడత పురుగు ఆశించిన వాటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయాలని రైతులకు తెలియజేయడం జరి గింది. వరి పంటలో తెగుళ్లు సోకినట్లు అయితే తగు నివారణ చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా వెంటనే రైతూ భరోసా కేంద్రం వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు తెలియజేస్తే వెం టనే నివారణ చర్యలు చెప్పటం జరుగుతుంది కావున రైతులు తగినటువంటి యాజమాన్య పద్ధ తులు పాటించాలని లేకుంటే పంటలు నాశనం అవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులెవరు అపోహలకు గురి కావద్దని సమయానుసారంగా పిచికారి చేస్తే పంటలు మంచి దిగుబడి ఆశించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ బలరాం, విహెచ్ఏ పరమేష్, రైతులు పాల్గొన్నారు.

## దారకొండ దారాలమ్మ ఆలయంలో భారీ చోరీ

### సుమారు 80 లక్షల నగలు 3 లక్షల నగదు అపహరణ

### -అంతరాష్ట్ర ముఠా పనిగా అనుమానిస్తూ దర్యాప్తు చేస్తున్న పోలీసులు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం దారకొండ దారాలమ్మ తల్లి రాష్ట్ర నలుమూలల భక్తుల ఆరాధ్య దైవం కోరికలు తీర్చే మహాతల్లిగా ప్రసిద్ధిగాంచిన దారాలమ్మ గర్భగుడిలో భారీ చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే మంగళవారం సూర్యగ్రహణం ఉదయం శ్రీ దారాలమ్మ తల్లి దర్శనాలు నిలిపి వేసి పూజారులు తలుపులకు తాళాలు వేసి ఇంటికి పయనమయ్యారు. బుధవారం సూర్యగ్రహణం వీడిన తర్వాత సంప్రోక్షణ చేసి ఆలయం తలుపులు తెరిచారు. తెల్లవారితే కార్తీక మాసం మొదటి రోజు ప్రారంభం. భక్తులంతా ఎంతో ఆనందంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నా రు. కానీ ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. బుధవారం అర్ధరాత్రి అమ్మవారి గర్భగుడిలో దొంగలు పడి దొరికిన మొత్తాన్ని దోచుకు పోయారన్న పిడుగులాంటి వార్త భక్తుల చెవిన పడింది. దారాలమ్మ తల్లి గుడిలో చోరీ పోలీసులకు సవాల్‌గా మారింది. బుధవారం అర్ధరాత్రి దారా లమ్మ తల్లి దేవాలయంలో దొంగలు చొరబడి వెనుకవైపు ఇనుప ఊచలు కట్టర్ సహాయంతో తొలగించి గర్భాలయంలోకి ప్రవేశించి అమ్మవారి వెండి కిరీటం, మెడలో ఉన్న బంగారు ఆభరణాలు హుండీలో నగదు బంగారం సుమారు 80 లక్షల వరకు దోచుకు పోయారు. గురు వారం తెల్లవారు జామున గుడి పరిసరాలు శుభ్ర పరచడానికి అక్కడే నివశిస్తున్న అమ్మవారి సేవకుడు లేచే సరికి గుడి తలుపులు తీసి ఉండడాన్ని గమనించి పూజారికి, కొబ్బరి కాయలు విక్రయించే వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో అందరూ గుడిలోకి వెళ్లి చూశారు. కనీసం అమ్మవారి ముక్కుపుడక కూడా వదలకుండా తీసుకుపోయినట్టు గర్తించి పోలీసు అధికారులకు ఫోను ద్వారా సమాచారం అందించారు. దేవదాయ శాఖ అధికారులు మాత్రం ఫోన్ స్విచ్ ఆపు చేసు కొని ఉన్నారు. నగలు లేని అమ్మవారి ముఖం బోసిపోయింది. అది చూసిన భక్తులు ఆవేదనకు గురయ్యారు. అంతరాష్ట్ర దొంగలే చోరీకి పాల్పడి ఉంటారని పలువురు భావిస్తున్నారు. ఈ కేసుని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ సీలేరు ఎస్సై రామకృష్ణ నేతృ త్యంలో దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు.

## జోడోయాత్రకు సంఘీభావంగా దారకొండలో భారీ ర్యాలీ

### కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ : పిసిసి అధ్యక్షుడు వంతల సుబ్బారావు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 28 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం దారకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దారకొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ పరిపాలన వచ్చినప్పుడే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా అమలు జరుగుతాయని గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రస్తుతం అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని ఈ విషయం ప్రజల ముంగిటకు తీసుకువెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుండి విశేష ఆదరణ వస్తుందని ఈ నేపథ్యంలోనే ఆయనకు సంఘీభావంగా మద్దతు ప్రకటిస్తూ దారకొండలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఆర్మీ అటాచ్డ్ ట్రైనింగ్ క్యాంపులో సత్య కళాశాల విద్యార్థులు

మాధవధార, అక్టోబర్ 28 ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్సిసి సీనియర్ వింగ్ విద్యార్థులు అయిన మిస్టర్ సిహెచ్ ప్రవీణ్ ఫైనల్ బీఎస్సీ సునీల్ ఫైనల్ బీఎస్సీ మిస్టర్ ఎం.గణేష్ ఫైనల్ బీకాం మిస్టర్ పి.మోహన్ ఫైనల్ బీకాం ఇటీవల సికింద్రాబాద్ లో జరిగిన ఆర్మీ అటాచ్డ్ ట్రైనింగ్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణరావు ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి.సాయి దేవమణి కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి ఏం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపునాయుడు పాల్గొన్నారు.

## రాబోయేది టీడీపీ ప్రభుత్వమే: మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, అక్టోబర్28, ప్రభాతవార్త



బుషికొండ భూముల్లో జరిగిన అక్రమాలను నిలదీయడానికి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజక వర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వారి బృందాన్ని పోలీసులు వెళ్ల నివ్వకుండా గృహనిర్బంధం చేయడం తెలిసిందే. అయితే ఇందుకు నిరసనగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కాంప్ కార్యాలయం ఆరుబయట కుర్చుని నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రంలో అవినీతి అక్రమాలు భూదందాలు పెరిగిపోయాయని ఆరోపించారు. విశాఖలో ప్రసిద్ది ప్రాధా న్యత గల బుషికొండను వైసిపి కబ్జా చేయడం దారుణం అని మాజీ మంత్రి ఆరోపించారు. సమస్యల మీద పోరాడుతుంటే తెలుగుదేశం పార్టీ నాయకుల గొంతు నొక్కుతున్నారని అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని వైసిపి ప్రభుత్వ అక్రమ నిర్బంధాలకు భయపడేది లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో కూడా అక్రమ మైనింగ్‌లు జరుగుతున్నాయని కేంద్ర అటవీ శాఖ, పర్యావరణ శాఖ గ్రామసభలు, పిసా కమిటీల తీర్మానాలు లేకుండానే చింతపల్లి ప్రాంతాల్లో హైడ్రాల్ పవర్ ప్రాజెక్ట్‌కు వైసిపి ప్రభుత్వ సహకారంతోనే భూపరిశీలన చేస్తున్నారని ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలు చేస్తున్నారన్నారు. అరెస్టులతో నిర్బందలతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వంపై మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారయణ, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, బి.బొడ్డపుట్టు సూపర్ సర్పంచ్ పాడి బాలన్న, తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి శిరగం సూర్యకాంతం, పెదబయులు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర నాగేశ్వరరావు, గూడ వార్డు మెంబర్ రాంబాబు, అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బెట్టి శివసాగర్ టీడీపీ సీనియర్ నాయకులు మర్రిచెట్టు అప్పలనాయుడు, త్రినాథ్, మురళి, రాజు, రామమూర్తి, జర్సింగి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకూ పరిష్కారం.. అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ధ్యేయం

### గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామాలు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



గిరిజనులు ఏ సమస్య ఎదుర్కొన్నా తక్షణమే స్పందించడం.. వాటి పరిష్కారానికి కృషి చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని పాడేరు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలోని దబ్బాపుట్టు, జి.కొత్తూరు, వంతలగుమ్మి, పాము రేయలు, గుత్తులపుట్టు గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. పాడేరు శాసనసభులు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో భాగం గా మొత్తం 382 గడపలను శాసనసభ్యులు సందర్శించారు. ఈ మూడేళ్లకాలం పాటు ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాలనలో సరికొత్త విప్లవాన్ని తీసుకొచ్చినటువంటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆమె పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం దశగా గ్రామ సచివాల యాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కొత్త వేదికను ఏర్పాటు చేశారని భాగ్యలక్ష్మి తెలి పారు. గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామ సచివాలయ వ్యవస్థ పని చేస్తుందని ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులను తీసుకొచ్చినటువంటి ఘనత జగన్మో హన్ రెడ్డిదే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఇదివరకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తలుపుతట్టు మరీ అర్హు లకు సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర లేదని, అది కేవలం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమైం దని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం బాక్సైట్ ఒప్పందం రద్దు చేయడం, ఎప్పుడూ లేని విధంగా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అందజేయడం వంటివి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక అంశాలని ఆమె అభివర్ణించారు. గిరిజన ప్రాంతంలో ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తున్నటువంటి ఈ ప్రభుత్వానికి ప్రజలంతా ఏక మొత్తంలో మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దూసూరు సన్యాసిరావు, ఎంపీపీ కనకాలమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నా పాత్రుడు, సీదరి రాంబాబు, వంతల రాంబాబు, కుర్రబోయిన సన్నిబాబు, వనుగు బసవన్నదొర, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, చిట్టెమ్మ, కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీదరి మంగన్న దొర, సూరిబాబు, బొంజుబాబు, సిరగం దశమూర్తి, లకే రామసత్యవతి, వార్డ్ మెంబర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, కూడా సుశీల తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 85 ఫిర్యాదులు



పాడేరు అక్టోబరు 28 ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 86 ఫిర్యాదులు అందాయి. ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్‌కలెక్టర్ వి.అభిషేక్, డి.ఆర్.ఓ, బి.దయానిధి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అనంతగిరి మండలం చిలకల గెడ్డ పంచాయితీ వెంకయ్యపాలెం గ్రామంలో మూతబడిన పాఠశాలను తిరిగి ప్రారంభించాలని జె.దారకొండమ్మ, జి.సన్యాసిరావు వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం రేవళ్లు పంచాయితీ నిమ్మలపాలెం గ్రామస్తుడు మెట్టడం వీరయ్య తను కొత్తగా నిర్మించిన ఇంటికి విద్యుత్తు కనెక్షన్ ఇప్పించాలని కోరారు. మారేడు మిల్లి మండలం డివి కోట, డిసిహెచ్ పాలెం పంచాయితీ సిరిపురం నుండి వేటుకూరు వరకు 15 కిలోమీటర్లు, సనిలపరం నుండి గాలిగోపురం వరకు ఏడు కిలోమీటర్లు రోడ్డు నిర్మించాలని వైస్ఎంపిపి టి.లత, సర్పంచ్ ఎ.సోమిరెడ్డి వినతిపత్రంలో పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం అరడపల్లి గ్రామానికి చెందిన జె.నిర్మల సికిల్‌సెల్ ఎనిమియాతో బాధపడుతున్నానని పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. చింతపల్లి మండలం అంజలి శనివారం గ్రామస్తులు ఎస్.వెంగళరావు తదితరులు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెం పంచాయితీ నిమ్మగెడ్డ గ్రామానికి చెందిన గూడెపు శివ శంకర సత్యనారాయణ ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, అరకు డివిజన్ ఇఇ కె.వేణుగోపాల్, పంచాయితీరాజ్ పిఐయు ఇఇ కె.లావణ్యకుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, రహదారులు భవనాల శాఖ ఇఇ బాలసుందర బాబు, డివిజినల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే

ముంచంగిపుట్టు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మాట ఇవ్వడంతో పాటు హామీల నెరవేర్పులో ఎంతో చిత్తశుద్ధిని పాటించి పథకాలన్నీ లబ్దిదారుల గుమ్మాలకు చేర్చారని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పేర్కొన్నారు. గత టిడిపి హయాంలో లాగా ప్రజలను మోసగించే ప్రభుత్వం ఇది కాదని, అన్ని సామాజిక వర్గాలను సమన్వయ పాలనతో సంక్షేమాన్ని అందించడమే జగన్ పరిపాలన ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మండలంలోని ఏనుగురాయి పంచాయితీ, సచివాలయం (కోడ్: 10390739) పరిధికి చెందిన ఏనుగురాయి, గాడెలబురుగు, నడుమూరు, ఆల్దుముల్ద గ్రామాల్లోని 277 గడపల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన నేత అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరై, ప్రభుత్వం ద్వారా లబ్దిదారులకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆపై ప్రజా సమస్యలను అడుగి తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు చూపించి అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల అనంతరం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున నిధులను మంజూరు చేసి గ్రామ అభివృద్ధి పనులకై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో తిరుగులేని ముఖ్యమంత్రిగా ప్రఖ్యాతి గడిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అందుకుంటున్న గిరిజన వాసులు రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి తమ నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ పూర్తి మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారి అభిప్రాయంగా వెలిబుచ్చారు. మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, ఏనుగురాయి సర్పంచ్ నర్సింగ్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ కూడా మత్స్యలింగం, జోలాపుట్ ఎంపీటీసీ కమల, ఎంపీటీసీ నబో, బీసీ సెల్ డైరెక్టర్ మణి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వంతల కొండలరావు, జాలాపుట్ సర్పంచ్లు జనం తిరుపతి, నీలకంఠం ఎంపీడీఓ కిరణ్ కుమార్, విఆర్ఓ చెండారమేష్, సీనియర్ నాయకులు గాశిరం, జగబంధు, కొండలరావు, సన్యాసి, జయో, సాలోమోను, అప్పారావు, దాసు పులిరాజు, పెదబాబు, ఉదయ్, పిత్ బాస్, బాలరాజు, ప్రసాద్, రఘునాద్, సచివాలయం సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించండి -లేకుంటే చర్యలు తప్పవు

అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



అరకులోయ ప్రధాన రహదారిలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ ఆక్రమణకు గురవుతుందని, తక్షణమే ఆక్రమణదారులు స్వచ్ఛందంగా వాటిని తొలగించాలని లేకుంటే చర్యలు తప్పవని స్థానిక తహశీల్దార్ వేణుగోపాలరావు హెచ్చరించారు. శుక్రవారం అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో ఈవో రాజ్‌కుమార్ అధ్యక్షతన ఫుట్ పాత్ ఆక్రమణలపై వ్యాపారస్తులతో రెవెన్యూ ఎంపీడీవో, పోలీసు శాఖలకు సంబంధించిన అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తహశీల్దార్ వేణుగోపాలరావు వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడారు. పర్యాటక కేంద్రమైన అరకు లోయలో మండల ప్రజలు, పర్యాటకులు సౌకర్యార్థం రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ ఆక్రమణకు గురవుతుందని దీనివలన పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఫుట్ పాత్ ఆక్రమణల వలన పలు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వలన సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు తెలియజేశారు. ఎంపీడీవో వెంకటేష్, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, ఎంపీటీసీ దురియా ఆనంద్‌లు మాట్లాడుతూ అరకులోయలో వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌లు ఆక్రమించకుండా, చట్టాలకు లోబడి తమ వ్యాపారాలను సజావుగా చేసుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేలా సహకరించాలన్నారు. నిబంధనలకు ఎవరైనా వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈవో రాజకుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఫుట్ పాత్ సమస్యను పెద్దది చేయకుండా ఆక్రమణలను తొలగించాలన్నారు. డిటి, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

జి.మాడుగుల, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మహిళా పోలీసులు నాటు సారాపై ఉక్కుపాదం మోపారు. సుమారు వెయ్యి లీటర్ల పులుపు (బెల్లం ఊట)ను ధ్వంసం చేసి సారా తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని వంతల పంచాయితీ కేంద్రంలో రహస్యంగా భూమిలో దాచిన పులుపును మహిళా పోలీసులు శుక్రవారం వెలికి తీసి పారబోశారు. గ్రామంలో ఎవరైన సారా తయారీ చేస్తే చర్యలు తప్పవని గ్రామస్తులకు హెచ్చరించారు. మహిళా పోలీసులు కోటేశ్వరి, నూకరత్నం, కల్పన, ఉమామహేశ్వరి, పాల్గొన్నారు.

